నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

# కర్నూలు | నంద్యాల

మంగళవారం | 15 ఏప్రిల్ 2025 పేజీలు 8





## అహోబిలంలో ఘనంగా స్వాతి వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. నల్లమల అరణ్యంలో వెలసిన నవనరసింహులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామున నుండే నవనారసింహులను దర్శించుకునేందుకు కాలినడకన తరలి వెళ్లారు. జ్వాలా,అహోబిల, మాలోల క్రోడా, కారంజ భార్గవ, యోగానంద, చిత్రపట,పావన నరసింహస్వాములను దర్శించుకున్నారు.కాలినడకన స్వామి దర్శించుకునే మిగతా 2లో



స్వామి అమ్మవార్లకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



కాంస్య విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

- ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు
- అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్,నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బొమ్మల సత్రం బ్రిడ్జి కింద ఉన్న వారి విగ్రహానికి రాష్ట్ర మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, దళిత సం ఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భరతజాతికి ఎనలేని సేవలు అందించారని ఆయన చేసిన సేవలు స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. మిగతా 2లో

### మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

## అందించిన సేవలు చిరస్మరణీయం



బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం నివాళులర్పిస్తున్న మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారిలు

### అంబేద్కర్ స్ఫూర్తితో

## యువత ముందుకు సాగాలి

- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళులు
- రాష్ట్ర పరిశ్రమలు, వ్యాపారం,వాణిజ్య ,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్
- అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించక పోవడం పై దళిత సంఘాలు ఆగ్రహం



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి టీజీ భరత్,అధికారులు


**కర్నూలు, మేజర్న్యూస్ ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహోన్నతుడు అని అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమీషనర్ రవీంద్రబాబులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా సమాజంలో అందరికి సమాన హక్కులు కల్పించడంలో ముఖ్యపాత్ర వహించాడన్నారు. రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం రాజ్యాంగంలో విధివిధానాలను సక్రమంగా అమలు చేస్తుందన్నారు. కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ మిగతా 2లో

### డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయసాధన కోసం

## కృషి చేద్దాం

2లో

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి బిసి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

### సర్వజన ఆసుపత్రిలో రోగులకు

## మెరుగైన వైద్యం అందించాలి

- ఆసుపత్రి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- రాష్ట్ర పరిశ్రమలు,వ్యాపారం,వాణిజ్య ,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్




6లో

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

### గో మరణాల పై

## అసత్య ప్రచారం తగదు

- కరుణాకర్‌రెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారు..
- రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్



మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంత్రి ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా తిరుమల తిరుపతి మిగతా 2లో

# అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

(మొదటి పేజి తరువాయి)

అంబేద్కర్ ఏ ఆశయాలకైతే రాజ్యాంగ పీఠికను రాశారో దాని వలనే తమలాంటి బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు చట్టసభల్లో అడుగుపెట్టి ప్రజల గొంతుకను వినిపించే అవకాశం వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ సమసమాజంలో అందిరికి సమాన హక్కులు కావాలని అంటరాని తనాన్ని రూపుమాపాలని పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని ఆయనను ప్రతిఒక్కరు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ జెడి రంగలక్ష్మి, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**అధికారికంగా జయంతి సభను నిర్వహించరా..? :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సభను అధికారికంగా నిర్వహించలేరా అంటూ దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పాత బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి టీజీ భరత్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించే సందర్భంలో కొందరు దళిత నాయకులు జయంతి సభను నిర్వహించకపోవడంపై ఆక్షేపన వ్యక్తం చేశారు. మంత్రి నివాళులర్పించి వెళ్లిపోయాక దళిత సంఘాల నాయకులు అధికారులు,ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో జయంతి సభ ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేదని ఎందుకు నిర్వహించలేదంటూ విమర్శించారు. ఇది ముమ్మాటికి బారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు జరిగిన అవమానమే అంటూ ఆరోపించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద కనీస ఏర్పాట్లు కూడా చేయకపోవడంతో మండుటెండలో ప్రజా,కులసంఘాల నాయకులు నివాళులర్పించేందుకు వచ్చి ప్రయాసపడ్డారు.

## మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయం

(మొదటి పేజి తరువాయి)

భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంక్షేమవాది, దళితుల హక్కుల కోసం పోరాడిన అంబేద్కర్ చిరస్మరణీయులని మంత్రి అన్నారు. దేశానికి దశ, దిశ ఏర్పాటు చేశారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడ అమలు అవుతున్న పరిపాలన అంశాలను తెలుసుకుని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఘనత వారికే చెందుతుందన్నారు. అదే విధంగా వారి ఆశయాలకు తగ్గుట్టుగా రాష్ట్రాన్ని దేశాన్ని పయనింప చేసేలా కృషి చేయాలన్నారు. చట్టసభల్లో కూడా వె నుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ కొనియాడారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ, కార్యాలయం ఎదుట మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, చైర్‌పర్సన్ మాబున్నీసా, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గో మరణాలపై అసత్య ప్రచారం తగదు

(మొదటి పేజి తరువాయి)

దేవస్థానంపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేయడం తగదని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అదో నల్లరాయి దానిమీదకు చెప్ప విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్‌రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని చెప్పారు. ప్రజల్లో అలజడి సృష్టించేందుకు ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఫరూక్ అన్నారు. గోశాలలో 100 అవులు చనిపోయాయని కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10అవుల వరకు మృత్యువాత పడుతుంటాయని ఇవి గత ఐదేళ్ళ గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందన్నారు. కరుణాకర్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదని ఎక్కడివో అని వాటిని అడ్డుపెట్టుకుని దేవస్థానంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. టీటీడీ గోశాలలో 260మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని ప్రచారం చేస్తున్నారని తెలిఈపారు. జియో ట్యాగింగ్ ద్వారా 2,668 అవులను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సహజ మరణం చెందిన అవుకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోను జరగలేదని, ఏదైనా ప్రమాదంతో గాని, అనుమానస్పదంగా జరిగితే తప్ప పోస్టుమార్టం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. జనన, మరణాల రిజిష్టర్‌ను గోసంరక్షణ శాలలో ప్రతిరోజు క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసి కూడా దురుద్దేశపూర్వకంగా రిజిష్టర్‌లో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నేను నాస్తికుడినని స్వయంగా కరుణాకర్‌రెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన హయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకపాల్పడలేదా అని అన్నారు. కోవిడ్ సమయంలో స్వామివారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకర్‌రెడ్డిది కాదా అని ప్రశ్నించారు. ఆయన కుమార్తె నీహారెడ్డి పెళ్లిని క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా అన్నారు. తిరుపతి కొండపై అన్యమత ప్రచారం ప్రోత్సహించింది ఏడుకొండలను 5కొండలుగా మార్చి కుట్ర చేసింది టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చే చర్యలకు పాల్పడింది నువ్వు కాదా అని దుయ్యబట్టారు. అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు పోలీసులు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం

**- రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**కర్నూలు, మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన విధానానికిఅనుగుణంగా పనిచేస్తున్నామనిరాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లోని మౌర్య ఇన్‌లో కాన్ఫిడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రెప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ (కోవె), ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సంయుక్త ఆధ్వర్యంలో పౌష్టిక్ పేరుతో చిరుధాన్యాలతో కేక్స్ , బిస్కట్స్ తయారీ పై జరిగిన మూడు నెలల శిక్షణా శిభిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మిల్లెట్స్‌తో తయారుచేసిన కేక్, పీజా, ఇతర వంటకాలను పరిశీలించారు.అనంతరం శిక్షణ ముగించుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానంచేశారు.ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మహిళలకు సొంతంగా ఆదాయం సంపాదించేందుకు మిల్లెట్స్‌తో వంటకాలు తయారుచేసేందుకు శిక్షణ ఇచ్చిన నిర్వాహకులకు అభినందనలు తెలుపుతున్నట్లు మంత్రి చెప్పారు. మహిళలు సొంతంగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఏదైనా ప్రాజెక్టు తయారుచేసుకొని ముందుకొస్తే తమ ప్రభుత్వం తరుపున, తమ టిజివి సంస్థల తరుపున ప్రోత్సాహం అందిస్తామన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామికవాడలో ల్యాండ్ అందుబాటులో ఉందని.. డిపిఆర్ తయారుచేసి ఇస్తే ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ల్యాండ్ ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు నగరంలో చాలా మంది మహిళలు ఇప్పటికీ బీడీలు తయారుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. మిల్లెట్స్ వంటకాలను తయారుచేస్తూ సంపాదించేలా స్థానిక మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అనంతరం మిల్లెట్స్ వంటకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ శిలాయ్ జాకీ, కోవె నేషనల్ డైరెక్టర్ సుమన్ కుమార్, కోవే ఇండియా నేషనల్ సెక్రటరీ అపర్ణ, జాయింట్ సెక్రెటరి రాధిక చౌదరి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కర్నూలు అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అహోబిలంలో ఘనంగా స్వాతి వేడుకలు

(మొదటి పేజి తరువాయి)



భక్తుల కోసం పావన, వరాహ, అహోబిల, యోగానంద తదితర క్షేత్రాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దిగువ అహోబిల ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల ను అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం మధుసూదన్, మణియర్ సౌమ్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామి వారి ఎదుట సుదర్శన హోమం వేదమంత్రాలు మధ్య నిర్వహించారు. హోమంలో పాల్గొన్న భక్తులందరికీ కాటుకను, హోమరక్షలను అందజేశారు. ఈ స్వాతి వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయసాధన కోసం కృషి చేద్దాం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అటువంటి గొప్ప వ్యక్తి అంబేద్కర్‌కు నివాళులు అర్పించడంకంటే మనం ఇచ్చే గౌరవమన్నారు. సోమవారంనాడు రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. భారత దేశంలోని అన్ని వర్గాలు, కులాలు, మతాలు, ప్రజలకు అంగీకారమైన రాజ్యాంగాన్ని మనకందించించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. జీవితాంతం దళితులు నిమ్న వర్గాల ప్రజల హక్కులు, అనగారిన కులాల సమానత్వం సామాజిక న్యాయం కోసం తలపించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని అంటరానితనం, అగ్రకులాల దురంహాంకారంపై రాజీలేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. దేశంలో కులాలు, మతాలు లేవని మనం అందరం భారతీయులమని చాటిచెప్పిన గొప్ప వ్యక్తి అని నాటి బ్రిటీషరుల పాలనలో ఆంక్షలు పోయి నేడు మనం అంతా స్వేచ్ఛావాయులు పీల్చుతున్నామంటే అది డాక్టర్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగం గొప్పదనమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆది నుంచి దళితులకు పెద్దపీట వేస్తూనే వస్తుందని ముఖ్యంగా లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి, శాసన సభ స్పీకర్‌గా ప్రతిభా భారతి, నేడు రాష్ట్ర హోంమంత్రిగా వంగలపూడి అనితకు అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు , కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.


## కత్తితో బెదిరించి బంగారు గొలుసును లాక్కెళ్ళిన దొంగ అరెస్టు

**● రూ. 1 లక్ష 50వేలు విలువైన చోరీ సొత్తు రికవరీ ● టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి వెల్లడి**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఇంట్లోకి దూరి కత్తితో బెదిరించి ఓ మహిళ మెడలో బంగారు గొలుసును లాక్కెళ్లిన దొంగ ఎట్టకేలకు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. ఈ దొంగతనం కేసులో పోలీసులు ముద్దాయిని అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి రూ. 1లక్ష 50వేలు విలువైన చోరీ సొత్తును రికవరీ చేశారు. సోమవారం ఈ చోరీ కేసు వివరాలను ఆదోని టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. గత మార్చి నెల 28వ తేదీన ఆదోని పట్టణం వెంకన్నపేటలో ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంట్లోకి దూరిన దొంగ, కత్తితో బెదిరించి మహిళ మెడలోని బంగారు గొలుసు, నల్లపూసల దండ, తాళిబొట్టును అపహరించినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ముద్దాయి గురించి రాబడిన సమాచారం మేరకు.. సోమవారం ఆదోని పట్టణం వడ్డేగేరికి చెందిన వడ్డే రవికుమార్ అనే ముద్దాయిని టూ టౌన్ పోలీసులు వెంటాడి ఆదోని రైల్వే స్టేషన్ దగ్గర అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ముద్దాయిని పట్టుకునేందుకు ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డిని అదేవిధంగా పోలీస్ సిబ్బంది రమేష్,ఆంజనేయులు,సురేష్,రామాంజనేయులనుఈసందర్భంగాపోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో.. దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇంట్లో విలువైన ఆభరణాలు, నగదును ఉంచవద్దని కోరారు. ఊరెళ్ళినప్పుడు ఇంట్లో ఎవరినో ఒకరిని ఇంటి దగ్గరే ఉంచి వెళ్లాలని సీఐ సూచించారు. దొంగతనాల పట్ల పట్టణ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని టూ టౌన్ సీఐ విజ్ఞప్తి చేశారు.

# పార్థసారథి నగర్‌లో చోరీ

**:– ఆరున్నర తులాల బంగారు, 25తులాల వెండి ఆభరణాలు అపహరణ**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని చెక్‌పోస్టు వద్దనున్న పార్థసారథి నగర్‌లో తాళం వేసిన ఇంట్లో దొంగలు దూరి బీరువాలో ఉన్న ఆరున్నర తులాల బంగారు, 25 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు 3వ పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పార్థసారథి నగర్‌లో నివాసముంటున్న జి రామ్‌గోపాల్ కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి బంధువుల వివాహ వేడుకకు ఈ నెల 12వ తేదీన వెళ్లాడు. సోమవారం వచ్చి చూసుకునేసరికి ఇంట్లో దొంగలు పడ్డారని తెలుసుకున్న రామ్ గోపాల్ వెంటనే స్థానిక 3వ పట్టణ పోలీసులకు సమాచారం చేరవేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలం వద్దకు చేరుకుని చుట్టుపక్కల వారిని విచారించి ఇంట్లో దొంగతనం జరిగిన విధానాన్ని పరిశీలించారు. రామ్ గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని 3వ పట్టణ సిఐ శేషయ్య తెలిపారు.

# వివిధ ప్రజాసంఘాలు, దళిత సంఘాల నాయకులు అంబేద్కర్‌కు నివాళులు



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, జనసేన ఇంచార్జీ లక్ష్మన్న, జై భీమ్ ఎమ్మార్పిఎస్ నాయకులు జానయ్య, రత్నం హనుమన్న, తదితరులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. టీడీపీ నాయకులు సురేష్ నాయుడు, ముత్తిరెడ్డి, రామ్‌రెడ్డి, సుల్తాన్, టిప్పు సుల్తాన్, అడివప్ప గౌడ్, వెంకటరాజు, చావిడి వెంకటేష్, ఆశోక్‌రెడ్డి, వరదరాజు, శివ, డేవిడ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**దళిత సంఘం ఆధ్వర్యంలో :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దళిత సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని వాహనంలో ఉంచి ఊరేగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు యేబు కయోను, నరసింహులు, పేతూరు శివ, ప్రభుదాసు, అబ్రహాం, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జై భీమ్ ఎమ్మార్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో నడుద్దామని జై భీమ్ ఎమ్మార్పిఎస్ నాయకులు జానయ్య రత్నం, హనుమన్న, ఏఐసీసీ నాయకులు ఆల్‌ఫ్రెడ్ రాజులు పిలుపునిచ్చారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. అనంతరం జై భీమ్ ఎమ్మార్పిఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొలాటాలు, డప్పుల ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మణి కుమార్, బుధూరు జక్కయ్య, మారెప్ప, గోపినాథ్, డేవిడ్ యోహాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఏపి ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి



క్లస్టర్ యూనివర్సిటీలో నివాళులర్పిస్తున్న విసి,రిజిస్టర్




నారాయణ పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని కర్నూలు నగరంలోని పలు విద్యాలయాలు,వాడవాడల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**డాక్టర్ శంకర్‌శర్మ ఆద్వర్యంలో :-** గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ ఆద్వర్యంలో నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న గురుదత్త పాలీక్లినిక్ నందు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అంబేద్కర్‌ను స్పూర్తిగా తీసుకుని చదువుల్లో రాణించాలన్నారు.

**క్లస్టర్ యూనివర్సిటీ ఆద్వర్యంలో :-** సమానత్వ సాధన కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని యూనివర్సిటీ ఇంచార్జ ఉప కులపతి ఆచార్య వి వెంకట బసవరావు అన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణంలో రిజిస్టర్ వెంకటేశ్వర్లు ఫర్‌మెన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇందిరాశాంతితో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల వారి అభ్యున్నతికి అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారన్నారు.

**రాయలసీమ యూనివర్సిటీలో :-** నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేటి యువతరానికి ఎంతో ఆదర్శప్రాయులని వైస్ చాన్సెలర్ వెంకట బసవరావు అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యూనివర్సిటీ ప్రాంగణంలో 10అడుగుల అంబేద్కర్ విగ్రహ స్థాపనకు పునాదిరాళ్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత తొలి న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. దాదాపు రూ.10లక్షల నిధులతో అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాన్ని యూనివర్సిటీ ముఖద్వారానికి ఎదురుగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రిజిస్టర్ విజయభాస్కర్‌నాయుడు,ఆచార్య పాల్గొన్నారు.

**ప్రభుత్వ టౌన్ మోడల్ కళాశాలలో :-** ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాల నందు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రాజ్యాంగం గురించి ప్రతిఒక్కరు తెలుసుకుని అవగాహన చేసుకోవాలన్నారు. రాజ్యాంగ కల్పనలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించడంతో పాటు దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడారన్నారు.


**నారాయణ పాఠశాలలో :-** భారత రాజ్యాంగ పితామహుడుగా పిలవబడే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అత్యంత ప్రతిభావంతమైన వ్యక్తుల్లో ఒకరని నారాయణ పాఠశాల క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ బాషా అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ మహహ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక చట్టాలను రూపొందించడంలో అంబేద్కర్ అనుసరించిన తీరు స్పూర్తిదాయకమన్నారు.

**రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుంది :-** వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి
రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నడవడం లేదని నారా వారు రచించిన రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పాతబస్టాండ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి వైకాపా నేతలతో కలిసి ఎస్‌వి మోహన్‌రెడ్డి హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌వి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంబేద్కర్‌ను అవమానించిందని అన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా బహిరంగంగా సభను ఏర్పాటు చేయాల్సింది పోయి కూటమి ప్రభుత్వం కేవలం ప్రభుత్వ హాస్టళ్లలో నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్‌టిఆర్ జయంతి ఉత్సవాలను మాత్రం మూడురోజుల పాటు నిర్వహిస్తే..దళితనేత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్..ఉత్సవాలను నిర్వహించకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు.

**కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో :-** విశ్వ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాష నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి యువతకు అనుసరనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు,ఓబిసి జిల్లా చైర్మన్ సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కెకెసి జిల్లా చైర్మన్ ఎజాజ్ అహ్మద్, డాక్టర్ సుభాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు ప్రమీళ, నాయకులు వెంకటరెడ్డి, ఖాద్రిపాషా, రియాజుద్దీన్, షేక్ మాలిక్, సయ్యద్ నవీద్, సుంకన్న, అబ్దుల్ హై, డబ్ల్యూ సత్యరాజు, సౌల్ రాజు, సుబ్రమణ్యం, ఆర్ ప్రతాప్, రాజేంద్రప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హొళగుందలో సామూహిక వివాహాలు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:**హొళగుందలో సోమవారం సామూ హిక వివాహాల కార్యక్రమాలు జరిగాయి.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా స్థానిక తేరు బజార్‌లో దళిత సంఘం నాయకులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్య అతిథిగా హజరై నూతన




వధువరులను ఆశీర్వాదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అంబేద్కర్ జయంతి సందర్భంగా సామూహిక వివాహాలు జరపడం మంచి పని అన్నారు.సేవాధృకపదంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించినందుకు నాయకులు, కార్యకర్తలను అభినందించారు.ఈ కార్యక్రమాంలో నాయకులు చిన్నహ్యాట శేషగిరి,పంచగుండిగ వెంకటేశ్,కన్నారావు, దుర్గా ప్రసాద్,చిదానంద,టీడీపీ,వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఆదేవిధంగా స్థానిక కన్నడ పాఠశాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉచిత కంటి పరీక్ష కార్యక్రమం నిర్వహించారు.

# విద్యుత్‌షాక్‌కు గురై రైతు మృతి



**డోన్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని కామగానిగుంట్ల గ్రామానికి చెందిన రైతు వడ్డె రమేష్(35) మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే రైతు రమేష్ తన పొలానికి సోమవారం ఉదయం నీళ్ళు కట్టేందకు వెళ్ళిన సమయంలో విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందారు. మృతదేహాన్ని డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య వడ్డె ఈశ్వరమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# 52 సెల్‌ఫోన్లు .. 40 లీటర్ల నాటుసారా స్వాధీనం



ముద్దాయిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్‌పి ఆధిరాజ్‌సింగ్ రాణాల సూచనల మేరకు డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు పర్యవేక్షణలో అర్బన్ సిఐ ఇంతియాజ్ భాష, అర్బన్ ఎస్సై నరేంద్రకుమార్ వారి పోలీసు సిబ్బంది ఈనెల 13వ తేది సాయంత్రం పట్టణంలోని శ్రీరామనగర్‌లోని శ్రీసుధస్కూల్ జంక్షన్ దగ్గర నిర్వహించిన సాధారణ వాహనాల తనిఖీల్లో మారుతీ సుజూకీ ఎర్టిగా నెంబర్ ఏపి29బిడబ్ల్యు 2589 నెంబర్ గల కారులో ముద్దాయిలు నగనూరి వంశీ, హాజీవలి, నగనూరి వసంతలతో పాటు మరో మైనర్ బాలుడు వారు దొంగలించిన 52 సెల్‌ఫోన్లతోపాటు 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఇంతియాజ్‌భాష పేర్కొన్నారు. కారును స్వాధీనం చేసుకొని ముద్దాయిలను సోమవారం రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు.

# అరటి తోటలో కాలిన గాయాలతో మృతదేహం లభ్యం

## – హత్యా?ఆత్మహత్యా?

## – పలు అనుమానాలకు తావిస్తున్న వైనం



అరటి తోటలో కాలిన గాయాలతో కనిపిస్తున్న మృతదేహం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది సమీపంలోని తెలుగు గంగ ప్రధాన కాలువ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా ఉన్న అరటి తోటలో పూర్తిగా కాలిన గాయాలతో మృతదేహం లభ్యమైనట్లు తాలూకా సిఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై రామ్మోహన్ రెడ్డిలు తెలిపారు. సోమవారం ఉదయం ఈ మృతదేహం కనిపించడంతో పొలానికి వచ్చిన రైతులు, గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు. రూరల్ సిఐతో పాటు బండిఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అరటి చెట్టుకు టవల్ కట్టి ఉండటంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయని పోలీసులు తెలిపారు. డీజిల్ పోసి నిప్పంటించుకున్నట్లు బాటిల్ మృతదేహం వద్ద లభ్యమైందని మహానంది ఎస్సై తెలిపారు. నంద్యాల నుంచి క్లూస్ టీంను పిలిపించి వివరాలు సేకరించారు. మృతదేహం గుర్తు తెలియని మగ వ్యక్తిగా గుర్తించామని సుమారు వయస్సు 40 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందని పట్ట నెత్తి కలిగి ఉన్నాడని మెడలో ఆంజనేయస్వామి తాయత్తు, కుడి కాలికి దిష్టికి కట్టే నల్లని దారం, ఎర్రని మొలతాడు, బ్రౌన్ కలర్ చెప్పులు ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎవరికైనా ఆచూకి తెలిస్తే 9121101093 మహానంది ఎస్సై నెంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

# అంబేద్కర్ ఆశసాధనకై కృషి చేద్దాం

భారత రాజ్యాంగ నిర్మాత, బడగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, దళితుల ఆరాధ్యదైవం
డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం వివిధ మండలాల్లో ఘనంగా జరిగాయి.



**దేవనకొండ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సోమవారం మండల కేంద్రమైన దేవనకొండతో పాటు తెర్నేకల్, పి.కోటకొండ,కుంకనూరు తదితర గ్రామాలలో అంబే ద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడ కల్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవనకొండ లో మద్దికెర అంజి,తె ర్నేకల్‌లో సర్పంచ్ అరున్‌కు మార్,కుంకనూరులో వైకాపా నాయకులు ఆర్ఎంపి డాక్టర్ వెంకన్నలు మాట్లాడుతూ నాడు వెనుకబడిన వర్గాలను దృష్టిలో ఉంచుకొని వారిని అభివృద్ధి పరచా లన్న సంకల్పంతోనే రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు వెలుగునిచ్చారని కొనియాడారు. నాడు ఆయన లోచనలో భాగంగానే నేడు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందన్నారు.



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అర్థిక వేత్తగా, న్యాయ కోవిధునిగా, రాజ్యనీతి నిపుణుడిగా, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని తహసీ ల్దార్ శ్రీనివాసులు కొనియాడారు. ఆర్ఐ అంకన్న, వీఆర్‌వోలు దాదాసాహెబ్, గోపాల్‌నాయుడు, లక్ష్మి చెన్నప్ప, సర్వేయర్ రమణ, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.



**ప్యాపిలి, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, బడగు, బలహీనవ ర్గాల ఆశాజ్యోతి, దళి తుల ఆరాధ్యదైవం డాక్టర్ బీఆర్. అంబే ద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ప్యాపిలిలో ఘనంగా జరిగాయి.

**అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు :-** పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ బీసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వరరావుయాదవ్, ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు సూదన్, ఈఓఆర్‌డి బాలకృష్ణ, టిడిపి నాయకులు ఖాజాపీరా, తొప్పెల శ్రీనివాసులు, రామ్మోహన్‌యాదవ్, మధుకుమార్, ఎమ్మార్పిఎస్ నాయకులు ఆర్‌సి. మద్దిలేటి, సిహెచ్.బాలరంగన్న, అచ్చన్న, ఎంపిటిసి రంగన్న, బాలు, సతీష్, శేఖర్, ఓబులేసు, కలచట్ల మహేంద్ర, గిరి, తిమ్మ నాగేంద్ర, ఊటకొండ మనో హర్, మధు, నాగార్జునలు పాల్గొన్నారు.

**శ్రీసరస్వతి శిశుమందిర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు :-** పట్టణంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల యందు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ప్రధానాచార్యులు రామాంజినేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులు లాస్య, శ్రావ్యలు జయజయజయ అంబేద్కర్ జయలలిత జనాశ్వర అనే గేయాన్ని ఆలపించారు. ఆచార్యులు పాల్గొన్నారు.

**దళితవాడలో అంబేద్కర్ జయంతి వేడుకలు :-** పట్ట ణంలోని స్థానిక దళితవాడలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అంబేద్కర్ కాలనీ వాసులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా ప్యాపిలి ఎస్సై మధుసూదన్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణ మూర్తిలు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్ర ́పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేడుకలకు వచ్చిన వారికి అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖాజాపీరా, ప్రిన్సిపాల్ మధు, ఏపి ఎమ్మార్పిఎస్ నాయకులు సుందరం, ఆవుల నాగరాజు, ఆవుల రామకృష్ణ, జె.వెంకటేష్, కలచట్ల జయరామయ్య, శ్యాంసన్‌బాబు, మత్తు బాబాసాహెబ్, ఆవుల కంబగిరి, కె.తిమ్మరాజు, జె.రాజశేఖర్, ఏ.రాజశేఖర్, కె.రమేష్, ఎన్.ఏసు, సి. రాజశేఖర్, సి.ఓబులేసు, ఏ.రామచంద్రుడు, సి.పక్కీర ప్ప, ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర యువసేన అధ్యక్షులు ఆవు ల రాము, ఎన్.సతీష్, బిల్ కలెక్టర్ కె.హరి, ఏజి.సుబ్బ రాయుడు, యు.నరేష్, చిరంజీవి, అనీల్, ఏ.రవి, ఏ.మిల్టన్, రాజు, సాగర్, చంద్ర, శ్రీకాంత్, రవితేజ, రఘు, డి.రాముడు, ఎన్.రాంబాబు, రంగనాయకులు, నాగరాజు, దశరథ, సుధా, జె.శివలు పాల్గొన్నారు.



**హొళగుంద,మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం హొళగుంద మండలంలో దళిత సంఘాల నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. హొళగుంద,ఎల్లార్తి,చిన్నహ్యాట,హెబ్బటం,గజ్జహళ్లి ఇతర గ్రామాల్లో,ప్రభుత్వ కార్యలయాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యలయం ముందున్న అంబేద్కర్ విగ్రహానికి సం ఘాల నాయకులు,కార్యకర్తలు,ఆలూరు ఎమ్మెల్యే విరు పాక్షితో పాటు వివిధ పార్టీల నాయకలు పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఆయన సేవలను కొని యాడుతు ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నాయకులు చిన్నహ్యాట శేషగిరి,పంచగుండిగ వెంకటేశ్,కన్నారావు,దుర్గా ప్రసాద్,చిదానంద,ప్రసాద్,రామలింగ,మహేశ్,ఉలిగన్న గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కోవెల కుంట్లలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జమ్ములమడుగు సెంటర్ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ కన్వీనర్ ఎం సుధాకర్, కరీం బాష, ఓబులేసు అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేజర్ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉప సర్పంచ్ బీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, ఏఎస్ఐ బత్తుల ఓబులేసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వడ్డె సుబ్బరాయుడు, పాల్గొన్నారు.



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, దళితులు, బడుగుబలహీన వర్గాల ఆశాకిరణం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను కాంగ్రెస్, తెలుగుదేశం, బీజేపి పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ డోన్ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ గార్లపాటి మద్దులేటిస్వామి, డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్ధన్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పి.జీవన్‌బాబు, డిసిసి ప్రధాన కార్యదర్శి వడ్డె రాజశేఖర్, కార్యదర్శి ఆర్.గోపినాథరావు, మండల అధ్యక్షులు పఠాన్‌హుస్సేన్ భాషా, బేతంచెర్ల మండల అధ్యక్షులు రామాంజినేయు లు, యువ భారత్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యదర్శి జి.నాగరాజు, పట్టణ అధ్యక్షులు హనుమాన్, ఉపాధ్యక్షులు పి.సురేష్, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు జే.సంజీవ, నాయకులు సుధాకర్, జి.మనోజ్, జే.బాలులు పాల్గొన్నారు.



**బీజేపి నాయకులు :-** డోన్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సందు వెంకటరమణ, బీజేపి నాయకులు గాజుల ఉషాలక్ష్మి, హుస్సేనప్ప, భూమా నాగన్న, భరణిరమేష్, బద్రి సుధాకర్, బొంకూరి రవికుమార్, మిద్దెపల్లి రామచంద్రనాయుడు, రాజశేఖర్, రవిశంకర్, విజయభాస్కర్, శివప్రకాష్‌లు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ నాయకులు :-** వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ పెద్ద కేశవయ్యగౌడ్, ఓబులాపురం శేషిరెడ్డి, మాజీ ఎంపిపి శేషఫణిగౌడ్, గంధం శ్రీనివాసులు, భూమా నాగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నేటి తరానికి ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని ఏపిఎస్ఎస్ డిసిఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలలో భాగంగా సోమవారం పట్టణంలోని స్థానిక ఎంఎస్ఆర్ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి టిడిపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్ఈ.రాఘవేంద్ర, పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, నాయకులు గంధం శ్రీనివాసులు, మధుసూదన్‌గౌడ్, రాముడు, జల దుర్గం విష్ణు, అజీజ్, చక్రపాణిగౌడ్, సిటీకేబుల్ కిరణ్, ఎర్రిస్వామిగౌడ్, శేఖర్‌గౌడ్, వీరాంజి, పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కమీషనర్ రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచి మనకు దిక్సూచిగా ఉంటూ నేటికీ మనలను ముందుకు నడిపిస్తోందని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని దేశమంతా పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మేనేజర్ చిన్న రాము డు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఓ జునైద్, సిబ్బంది శేషాద్రి, మోహన్, తిప్పన్న, నూర్ అహ్మద్, దామోదర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** బహుజనుల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకె రంగస్వామి, ఉపాధ్యక్షులు ధనుంజయ, కోశాధికారి కెసి నాగన్న, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలలు అన్నా రు. సోమవారం జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో రాజ్‌విహార్ సర్కిల్‌లోని అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బిసి తిరు పాల్, పెద్దపాడు పుల్లన్న, నగర సంఘం ఉపాధ్యక్షుడు రాజు, కోశాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**మార్కెట్‌యార్డులో :-** నగరంలోని మార్కెట్‌యార్డులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జ యంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అం బేద్కర్ చిత్రపటానికి మార్కెట్‌యార్డు కార్యదర్శి జయలక్ష్మి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, హక్కులను కాపాడుకుందామని రాయలసీమ శకుంతల అన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అశోక్‌నగర్‌లో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ప్రజలకు అందించిన హక్కుల కోసం పోరాడాలని అప్పుడే రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల కాపాడుకోగలమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ టేకేర్ లతశ్రీ, వృద్దులు తదితరులు పాల్గొన్నారు.



**కోసిగి మేజర్ న్యూస్:** ఉన్నతమైన కుటుంబంలో జన్మించిన సాధారణమైన కుటుంబంలో జన్మించినా.. మనుషులు అంతా ఒక్కటే అని.. మనుషులను మనుషులుగా గుర్తించింది డాక్టర్ అంబేద్కర్ అని సిఐ మంజునాథ్, యస్ఐ హనుంతరెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను కోసిగిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోసిగిలోని 3వ వార్డు నుండి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహ స్థలం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యస్‌సి కమ్యూనిటీహాల్ దగ్గరకు ర్యాలీగా వెళ్ళి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్రెప్ప ఆధ్వర్యంలో సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ మంజునాథ్, యస్ఐ హనుంతరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌కుమార్ పాల్గొని వారు మాట్లాడుతూ భారతదేశంలో అంటరా నివారు, ఉన్నతమైన కులస్థులుగా విభజించి పాలించే సమయంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆశా జ్యోతిగా డాక్టర్ అంబేద్కర్ జన్మించారన్నారు. కమిటీ కార్యదర్శి చింతకుంట సామెల్ ట్రెజరెర్ శ్రీరాములు, సభ్యులు దుర్గప్ప, దళిత సీనియర్ నాయకులు మాణిక్యరాజు, సీనియర్ పాత్రికేయులు రామన్న, విజయ్‌కుమార్, వార్త రామన్న, అగ్గినర్సయ్య, సల్మాన్‌రాజ్, దేవన్న పాల్గొన్నారు.



**– పంచాయతీ, ఎంపిడిఓ కార్యాలయాలలో వేడుకలు**

**కోసిగి మేజర్ న్యూస్:** డాక్టర్ అంబేద్కర్ ఆశయా లకొరకు వాటిని నెరవేర్చేందుకు తమవంతు కృషిచేయాలని ఎంపిపి లవకుశ ఈరన్న, సర్పంచ్ అయ్యమ్మ అన్నారు. సోమవారం డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యాలయంలో తిరుమలేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి పేదప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఆయన కృషి, త్యాగాల వల్ల మనకు ఈ అవకాశాలు కల్పించారన్నా రు. ప్రజాస్వామ్యంలో అందరికి సమానమైన హక్కులు ఒటాయని చిన్నా..పెద్దా..అనే తేడా లేదన్నారు. ఆయన రాజ్యాంగం రచించడం వల్ల ప్రత్యేక చట్టాలు, రిజర్వేషన్‌లతో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మంత్రులు వంటి పదవులలో దక్కాయన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా కొనియాడబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, పంచాయితీ సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో టీడీపీ, జనసేన, సిపిఎం, సిపిఐ, ఆయా పార్టీల ఆధ్వర్యంలో సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను నిర్వహించా రు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ మండల అధ్యక్షులు ఉల్లి మధు, తెలుగుగంగ కాలువ డైరెక్టర్ క్రాంతి కుమార్ యాదవ్‌లు మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ సంఘ సంస్కర్తగా దేశానికి ఎన్నో సేవలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికి ఆదర్శమని ఆర్డీఓ భరత్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సమాజ అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి దేశ ప్రజలందరికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు కేశవులు, బాష, బ్రహ్మయ్య, కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.



**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** అణగారి వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీలకంఠప్ప పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ కులవివక్షత లేని రాజ్యం కావాలని, అన్ని కులాలకు సమాన న్యాయం జరగాలని పిలుపునిచ్చారు. అనంతరం మాల మహానాడు అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎం.డి. బసవరాజ్ స్వామి, రసాలే గోవిందరావు, సాయినాథ్, మురళీధర్ గౌడ్, కృష్ణ, బాలకృష్ణ, మద్దిలేటి, రాము,దాదాబాష తదితరులు పాల్గొన్నారు.





**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వైసీపీ మండల కన్వీనర్ భీమిరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం డిస్టిక్ పంచాయతీ అధికారి భాస్కర్, డివిఎల్‌పిఓ నూర్జహాన్, ఎంపిడిఓ రాధ ఈఓ నాగరాజు, ఏపిఓ భక్తవత్సలం, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిఎస్పీ రాయలసీమ ఇంచార్జీ లక్ష్మి నారా యణ, బిఎస్పీ మంత్రాలయం ఇంచార్జీ సామేల్, ఏపి ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేపాల్, బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అమ్రేష్, అంబేద్కర్ జగ్జీవన్ రామ్, వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, నవ్యాంధ్ర ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు చార్లెస్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచర్ల పట్టణంలోని భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మాలమహానాడు, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్కూటర్ ర్యాలీని పట్టణ పురవీధుల గుండా అంబేద్కర్ విగ్రహం నుండి కొలుములపల్లె సత్రం, అంగళ్ళ బజారు మీదుగా పాత బస్టాండ్ లో చేరుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి యన్న భార్గవ్ , దళిత సంఘాల నాయకులు మేకల నాగరాజు,రూబెన్,బొల్లి మద్దిలేటి, రాజయ్య మాదిగ,మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులపై దాడి చేస్తూ, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతాల మధ్య చిచ్చు పెడుతూ మైనార్టీల మీద దాడులు , వారి హక్కులను కాలరాస్తూ, సామాన్య ప్రజానీకంపై అనేక భారాలు మోపుతున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమాలలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, దస్తగిరి, పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మునిస్వామి, యన్నా రమేష్, రామసుబ్బయ్య, సునీల్, సీపీఐ, ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ మండల నాయకులు శ్రీకర్, ఎల్లకృష్ణ, నాగేంద్ర, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



**హాలహర్వి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన హాల హర్వి లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరి గాయి. సోమవారం సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు టీడీపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్,మండల కన్వీనర్ సుధాకర్, ప్రహ్లాద రెడ్డి,కర్ణాటక రాష్ట్ర చలవాది సంఘం అధ్య క్షులు నరసప్పలు అంబేద్కర్ విగ్రహానికి పూలవర్షం కురిపించి ఆయన దేశానికి చేసిన సేవలను కొని యాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదిలింగ, ఉలిగప్ప, ప్రహ్లాద,ఉమాకాంత్ స్వామి,తిప్పయ్య స్వామి,రంగముని, నాగరాజు లు పాల్గొన్నారు.



**ఆలూరు,మేజర్ న్యూస్ :** భావి భారత ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతిలు అన్నారు.సోమవారం ఆలూరు,ఆస్పరి కేంద్రాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అని ఆయన అన్నివర్గాలకు న్యాయం చేయాలని అన్ని దేశాల రాజ్యాంగాలను పరిశీ లించి భారత రాజ్యాంగం రచించారని అన్నారు. మాజీ ఎంపిపి లు బిల్లేకల్ వెంకటేష్,కృష్ణ యాదవ్,మల్లికార్జున, అఖిల్ యాదవ్,ఈరన్న,షేక్షవలి, సోమశేఖర్, విశ్వ,నరసిం హులు, రాజు,రాఘవేంద్ర లు పాల్గొన్నారు.



**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధిష్టానం మరియు మంత్రి వర్యులు శ్రీ బి.సి జనార్ధన్ రెడ్డి సూచన మేరకు సోమవారంనాడు కొలిమిగుండ్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కులాలకతీత నేత అయిన డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా టీడీపీ ప్రశేణులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యం.వి శివారెడ్డి, గూడూరు నాగార్జున రెడ్డి, టైలర్ రాముడు, రామ మోహన్, సుధాకర్, జీవయ్య, రామాంజనేయులు, నాగన్న, మందా నారాయణ, శ్రీరామ్, కేశవ రెడ్డి, బాల్కోండి శ్రీను, రామకృష్ణ యాదవ్, రత్నమయ్య, మొదలగు వారు పాల్గొన్నారు.



**అవుకుమేజర్,న్యూస్:** అవుకు మండలంలో ఎ.ఐ.టి. యు.సి అవుకు మండలం సెక్రెటరీ నాగాంజనేయులు అద్యక్షతన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సంజీవులు ఎ.ఐ.టి.యు.సి నియోజకవర్గం సెక్రెటరీ కులాయిస్వామి ఎ.ఐ.టి.యు.సి బనగానపల్లె అద్యక్షుడు సుబ్బయ్య గారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న సంజీవులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మెట్టుపల్లె గ్రామానికి చేరుకొని అక్కడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు ఆయన చేసిన కృషి, ఆశయాలను కొనసాగించాలని ఒక దళిత కుటుంబంలో పుట్టిపెరిగి ఉన్నతమైన చదువులు చదివి రాజ్యాంగ రూపకల్పణ రచన చేసి బడుగు బలహీనవర్గాల వారి స్వేచ్ఛ సమానత్వం స్వాంతంత్ర్యం కోసం పోరాటం చేసి స్వతంత్రంగా ప్రతి ఒక్కరూ బ్రతికే విధంగా చేసిన వ్యక్తి మహనీయుడు కొనియాడుతు అవుకు మండల సెక్రెటరీ ఆటో యూనియన్ నాయకులు నాగాంజనేయులు మాట్లాడుతూ జీవితంలో అంబేద్కర్ గారిని చూసి ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శివ, రమణ, మల్లి, హుసేని, పుల్లయ్య, అనిల్, రవి తదితరులు ఆటో యూనియన్ వర్కర్స్ పాల్గొన్నారు.




**ఆలూరు,మేజర్ న్యూస్ :** దేశంలో వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు.సోమవారం ఆలూరు. వైసీపీ కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలో బిసి,ఎస్సీ,ఎస్టీ కులాలకు రిజర్వేషన్ లు కల్పించి వారి ఎదుగుదలకు కృషి చేశారని అన్నారు.దేశంలో అంతరానితనాన్ని నిర్మూలించడానికి కృషి చేశారని అన్నారు. వైసిపి నాయకులు భాస్కర్,మల్లికార్జున, నాగప్ప,అరికెర వీరేష్, రాజు,శివ, వెంకటేష్,తిక్కస్వామి, అనిల్ రెడ్డి,బాబు, సోమలింగ,యల్లప్ప లు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనిమాజీఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కూడలిలో ఏర్పాటైన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, రాష్ట్ర దృశ్యకళల మాజీ డైరెక్టర్ సునీత అమృతరాజ్, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాసంఘాల నేతలు దళిత సంఘాల నేతలు విద్యార్థి యువజన సంఘాల నేతలు హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భావిభారత పౌరులకు, భవిష్యత్ తరాలకు వారు అందించిన త్యాగ ఫలాలను అందజేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర వృశ్చికలల డైరెక్టర్ సునీత అమృతరాజ్, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజ్, వైసిపి నాయకులు కారు రవికుమార్, ఆంజనేయులు, రవికుమార్, మరియు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వజన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు సర్వజన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యంతో పాటు సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు,వ్యాపారం, వాణిజ్య ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మంత్రి టీజీ భరత్, ఎంపి బస్తిపాటి నాగరాజు, కలెక్టర్ పి రంజిత్ బాషా, పాణ్యం,కోడుమూరు ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిటీ సభ్యులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తగిన ప్రాధాన్యతనివ్వాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే అన్ని సేవలు ఆన్‌లైన్ అయ్యేవిధంగా కంప్యూటరైజ్ చేయాలని మంత్రి పేర్కొన్నారు. ఇండెన్స్ ఇంకా మ్యానువల్‌గానే ఉంటున్నాయని ఏది ఆఫ్‌లైన్‌లో ఉండకూడదని ప్రతిఒక్క సేవ ఆన్‌లైన్ చేయాలని మంత్రి వైద్య అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో 24గంటలు పవర్ ఉండేలా చూసుకోవాలన్నారు. కరెంటు పోయిన వెంటనే కరెంటు ఉండేవిధంగా ఆటోమెటిక్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కలెక్టర్, ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ రంజిత్‌బాషా మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ సిబ్బంది, ఇతర వైద్యుల పోస్టులను వేగవంతంగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. సెప్టెంబరు లోపు ఆసుపత్రిలో వైద్య సేవలన్నీ ఆన్‌లైన్ కావాలన్నారు. సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ నిర్వహణకు సంబంధించి ఔట్‌సోర్సింగ్‌లో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వంద ఎకరాల ఆసుపత్రి ఉన్నా పార్కింగ్ ఏర్పాటు చేసుకోలేకపోతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపి నాగరాజు మాట్లాడుతూ ఎంపి ల్యాండ్స్ నిధులతో ఆసుపత్రికి అంబులెన్స్ ఇస్తానని ఈ ఐదేళ్లు ఆసుపత్రి అభివృద్ధికి వీలైనంత సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆసుపత్రిలో పాము,కుక్కకాటు మందులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ బయో మెడికల్ వేస్ట్ ఎప్పటికప్పుడు తరలించి అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆసుపత్రిలో శానిటేషన్ బాగా చేయాలని లేకపోతే రోగులు తిరగబడే అవకాశం ఉందని ఆమె అన్నారు. సెక్యూరిటీ సక్రమంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఆసుపత్రిలో పేషెంట్ల కొరకు వాడే ట్రాలీలు, వీల్‌చైర్లు సరిగా లేవని వాటిని వెంటనే మరమత్తులు చేయించే చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్లు రోగులకు పరీక్షలు బయట చేయించుకోమని రాస్తున్నారని అలాకాకుండ ఆసుపత్రిలోనే పరీక్షలు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవీంద్రబాబు, అడ్మినిస్ట్రేటర్స్ సింధూ సుబ్రమణ్యం, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ,,సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డిఎం అండ్‌హెచ్‌ఓ శాంతికళ, కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, నామినేటెడ్ కమిటీ మెంబర్లు బైసాని పద్మజ, రంగనాథరెడ్డి, డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్,ఆయ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో,రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు సోమవారం134వఅంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమై గోనెగండ్లలో పంచాయతీ కార్యాలయం, తహసీల్దార్‌కార్యాలయం,పోలీస్టేషన్,ఎంపీడీవో కార్యాలయంలతో పాటు మండలంలోని పలు పంచాయతీ కార్యాలయాలలోను సంబంధిత అధికారులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గోనెగండ్ల నందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలవేసి గ్రామంలోని వీదులో ర్యాలీ నిర్వహించారు. అలాగే టీడీపీ కార్యాలయం నందు ఆ పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఆయన దేశంకు చేసిన సేవలు గుర్తు చేశారు. అలాగే బస్టాండ్ ప్రాంగణం నందు డప్పుకళాకారుల సంఘం నాయకులు కరుణాకర్, నందు కేక్‌కట్ చేశారు. హెచ్ కైరవాడలో ఎస్సీ కాలనీ యువజన సంఘం నాయకులు, గాజులదిన్నె క్రాష్ రోడ్డు దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహంకు గాజులదిన్నె గ్రామస్థులు, అలాగే మండలం లోని పలు గ్రామాల్లో పలు ప్రజా ప్రజాసంఘాల నాయకులు, యువజన సంఘాలసభ్యులు, డీఎస్ఎఫ్.పీఎస్‌ఈ్యరీసంఘం నాయకులు జయంతి వేడుకలను ఘనంగా జరుపుక ఉన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల వేసి నివాళ్లు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారు.అడ్వకేట్ వెంకటేశ్వర్లు,బజారి,రామాంజినేయ ములు, మదీనా, లింగన్న, మారెష్, వేణు, బాబు, ఆది, నల్లారెడ్డి, నరసింహుడు, మారెప్ప, శంకర్, మునిస్వామి, నాగరాజు, రాజు, నల్లారెడ్డి, వీర పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైసీపీ నాయకుడు

**– నివాళులు అర్పించిన గంగుల**

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :**

శిరివెళ్ల మండల పరిధిలోని గుంప్రమాన్‌దిన్నె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రాజా రెడ్డి అన్న గోపాల్ రెడ్డి కుమారుడు రేణు కేశవరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ వైసీపీ నాయకులు సైకం నరసింహారెడ్డి, హుస్సేన్ రెడ్డి, తదితర నాయకులు నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న గంగుల బిజేంద్రా రెడ్డి

# సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



గ్రామసభ లో మాట్లాడుతున్న సర్పంచ్ తులసమ్మ

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని సర్పంచ్ తులసమ్మ పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా చాగలమరి మేజర్ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ తులసమ్మ,ఈఓఆర్‌డి, ఇన్చార్జి ఈవో తాహీర్ హుస్సేన్‌లుమాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.వేసవికాలం దృష్ట్యా తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అలాగే పారిశుధ్యం మెరుగుకు కూడా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు ఏమైనా సమస్యలు గాని,అభివృద్ధికి సంబంధించి తమకు తెలియజేస్తే వాటి కోసం కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యురాలు జ్యోతి, గ్రామ పంచాయతీ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ .. తహశీల్దార్ సుభద్రమ్మ



**పాములపాడు మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తహశీల్దార్ సుభద్రమ్మ అన్నారు. సోమవారం ఆ మహనీయుని జయంతి సందర్భంగా స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు అలాగే మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ మేకల భాగ్యమ్మ, డాక్టర్ నాగన్న, ఎస్సై సురేష్ బాబులు, తుమ్మలూరులో సర్పంచ్ వరప్రసాద్ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ .అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్‌ఓ అనిత ముస్లిం మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, బీసీ సంఘం నాయకులు ఆర్ఎస్ఆర్ గోపాల్,దళిత సంఘాల నాయకులు అశోక్ రత్నం,త్యాగరాజు దేవ భక్తుడు, నల్లమల్ల,అబ్రహం, మాజీ ఎంపిటిసి భాస్కర్ ప్రతాప్, అంకన్న, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ అంబేద్కర్

**- వడ్డెమాన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని నవనంది పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సగనేలసుబ్బన్న, ఐదవ వార్డ్ మెంబర్ సగినేల దాసులుకొనియాడారు.సోమవారం మండలపరిధిలోని వడ్డెమాన్‌గ్రామంలోని ఎస్సీకాలనీలో అంబేద్కర్‌జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ దళిత బహుజనల కోసం నూతన పేజీని సృష్టించిన గొప్ప మహనీయుడు అన్నారు.సమానత్వ విలువలకోసం పోరాడిన వ్యక్తి బాబాసాహెబ్‌అని తెలిపారు .సమానత్వం, స్వేచ్ఛ, జ్ఞానం, విలువల కోసం తన జీవితాంతం పోరాడిన వ్యక్తి అని ,డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, అసాధారణంగా జీవించి, అసమాన్యంగా భారతదేశ చరిత్రను మలిచిన నేత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సగినేల తిరుపాల్, సౌందర్యరాజు ,సతీష్ ,అనిల్, రాము, పాల్గొన్నారు.

## భావిభారత ప్రధాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్..



**ఆలూరు,మేజర్ న్యూస్ :** భావి భారత ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతిలు అన్నారు. సోమవారం ఆలూరు,ఆస్పరి కేంద్రాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అని ఆయన అన్నివర్గాలకు న్యాయం చేయాలని అన్ని దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత రాజ్యాంగం రచించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి లు బిల్లేకల్ వెంకటేష్,కృష్ణ యాదవ్,మల్లికార్జున,అఖిల్ యాదవ్,ఈరన్న,షేక్షవలి,సోమశేఖర్,విశ్వ,నరసింహులు,రాజు,రాఘవేంద్రలు పాల్గొన్నారు.

# సిఐని కలిసిన మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** శిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన దస్తగిరి బాబును పోలీసు స్టేషన్‌లో మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప టీడీపీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమాలతో సత్కరించారు. శిరివెళ్ల మండలానికి సంబంధించిన శాంతి భద్రతలపై చర్చించారు. అలాగే ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసును అమలు చేయాలని నాయకులు కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొండబోయిన బాలచంద్రుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దలింగమయ్య, ఎస్.లింగమయ్య, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం

**అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన టీడీపి శ్రేణులు**



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ టీడీపి శ్రేణు లు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ని అంబేద్కర్ సర్కిల్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపి శ్రేణులు మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, అన్నింటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలు కొనియాడారు. ప్రతిఒక్కరూఅంబేద్కర్ బాటలో నడవాలనివారు పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రచించడం ద్వారా అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. టీడీపి నాయకులు మాచాని శివశంకర్, మిఠాయి నరసిం హులు, సుందర్ రాజు, కటారి రాజేంద్ర, కొండయ్య చౌదరి, షాబీర్, ఫారూక్, బందే నావాజ్, రామకృష్ణ నాయుడు, రంగస్వామి గౌస్, దామా నరసి ంహ, జయన్న, మహేష్, మిన్నప్ప, ఆంజనేయులు, జహంగీర్ బాషా, సోమలగూడూరు బాషా, మన్సూర్ బాషా, నాగూర్ బాషా, ఈరన్న, అంబేద్కర్, షాలేం, సూరి, దేవదాస్, వాహబ్, భీమేష్, టౌన్ బ్యాంకు చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ బండా నరసప్ప, కో- ఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్ గట్టు అల్తాఫ్, పార్టీ కౌన్సిలర్లు రాందాస్ గౌడ్, ఇషాక్, వహిద్, అమానుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తులసమ్మ,మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే స్థానిక అడ్డవాగు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మాలమహనాడు, ఎంఆర్పిఎస్, టిడిపి నాయకులు అన్సర్భాష,కొలిమి హుసేన్వలి,సల్లా నాగరాజుల ఆధ్వర్యంలో టిడిపి వర్గీయులు,పిఆర్టియు ఉపాధ్యాయ సంఘనాయకులు,తదితర ప్రజా సంఘాలు ర్యాలీగా వచ్చి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మాలమహనాడు(పెన్నం సుధా కర్ వర్గం)ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలో అభినందనీయం

**ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు**



కరపత్రాలను విడుదల చేస్తున్న సీఐ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** అగ్నిమాప క సిబ్బంది అందిస్తున్న సేవలు అభినంద నీయమని పట్టణ సీఐ వి శ్రీనివాసులు పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక అధికారి రామాం జనేయులుఆధ్వర్యంలో కరపత్రాలను విడు దల చేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అలాగే అగ్నిప్రమాదంలో మృతి చెందిన సిబ్బందికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాద నియంత్రణలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. చిన్న చిన్న అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ముందుగానే గుర్తించి వాటిని నివారించవచ్చున్నారు. అగ్నిమాపక చట్టాలు తెలుసుకొని నిబంధన ప్రకారం వ్యాపారాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ డాక్టర్ నాయక్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శకం కావాలి – బి.సి రాజారెడ్డి



సొసైటీని ప్రారంభిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** రెయిన్‌బో ఎడ్యూకేషన్ సొసైటీ యువతకు ఆదర్శం కావాలని అరుణ భారతీయ సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. సోమవారంనాడు బి.సి గుర్రెడ్డి కాంప్లెక్స్ నందు గోకుల దిన్నె గ్రామానికి చెందిన బి. మధుసూదన్ రెడ్డి, రెయిన్‌బో ఎడ్యూకేషన్ సొసైటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెయిన్‌బో ఎడ్యూకేషన్ సొసైటీ సహకారంతో పాలిటెక్నిక్ చేసే విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగానే విద్య, ఉచిత భోజన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకో వాలని వృత్తి విద్యా కోర్సులలో మంచి ప్రావిన్యత సాధించాలని బి.సి రాజారెడ్డి సూచించా రు. పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థినీ విద్యార్థుల్లో పరీక్షల్లో తప్పిపోయిన మానసిక ధృఢసంకల్పంతో మరోసారి ప్రయత్నం చేసి ఉత్తీర్ణులు కావాలన్నారు. అమ్మాయిలకు ప్రత్యేంకగా ఉమెన్స్ కాలేజీలలో సీట్లు ఇప్పించే కార్యక్రమాలు సొసైటీ చేస్తుందని ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న మధుసూదన్ రెడ్డిని బి.సి రాజారెడ్డి అభినందించారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన ఇరిగెల రాంపుల్లారెడ్డి**




**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** పట్టణంలోని జనసేన పార్టీ తాలూకా కార్యాల యం నందు సోమవారం రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గా ల ఆశాజ్యోతి మార్గ నిర్దేశకుడు, భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ తాలూకా ఇంచార్జ్ ఇరిగెల రాంపు ల్లా రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ పుల్లారెడ్డి మాట్లా డుతూ దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛ సమానత్వం సామరస్యంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే సాధ్యమై ందని ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆయన సూచించిన మార్గాలను అన్వేషిస్తూ సోదరభావంతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు జున్ను ప్రసాద్ రెడ్డి, టౌన్ ఇంచార్జ్ ఎమ్మెస్ మహబూబ్ బాషా, సిరివెళ్ల మండల నాయ కులు పెసరాయి చాంద్ బాషా, వీరారెడ్డి పల్లె బాలయ్య, చాగలమరి మండలం నాయకులు రాంపల్లి రామకృష్ణ ,దాదిరామిరెడ్డి ,తాలూ కా జనసేన పార్టీ ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య మరి యు జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు :** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చలు చలుమల రామకృష్ణ, న్యాయవాది నీలకంటేశ్వరం, విప్రనారాయణ చారి, గంగాధర్, శరత్ చంద్ర, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘ అధ్యక్షుడు ఆవిర్భాషా తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్..కాతా రమేష్ రెడ్డి

**మిడ్తూరు ,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి కొనియాడారు. ఘనంగా వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహిం చారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళి తుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడ ని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



బైరాపురంలో చాఖర్ వలి ఆధ్వర్యంలో అం బేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యం లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో పలుచోట్ల దళిత సంఘాల నాయకులు ఆయన చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గుండం సర్వోత్తమ్ రెడ్డి ఐటీడీపి కన్వీనర్ఇంతియాజ్ భాషా, మునాఫ్ మౌలాలి చిన్న మౌలాలి జింకల చంద్రుడు తదితర కార్యకర్తలు గ్రామ గ్రామాన అంబేద్కర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కు కృషి చేద్దాం -తహశీల్దార్ సుభద్ర

**దొర్నిపాడు ,మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ఆశయ సాధన ప్రతిఒక్కరు కృషి చేయాలనీ తహసీ ల్దార్ సుభద్ర సూచించారు .సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యం నందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలుచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు ఇసందర్బంగా తహసీల్దార్ సుభద్ర మాట్లా డుతూ బహుజన వర్గాల ఆశాజ్యోతి రాజ్యా ంగ సృష్టికర్త అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆమె అన్నారు భారతదేశ వ్యాప్తంగా సామజిక ఆర్థిక రాజ కీయ రంగాలలో వెనుకబాటు తనాన్ని అను భవిస్తుపేదరికంతో మగ్గిన బహుజనుల జీవితాల్లో వెలుగు నింపేందుకు అనునిత్యం కృషి చేసారని అందుకు అయన ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ అమహనీయుని ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సుభద్ర జూనియర్ అసిస్టెంట్



చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

చిన్న గోవిందు వి ఆర్ ఓ లు సాంబశివుడు నాగేష్ పంచాయతీ కార్యదర్శి ఓబులేసు సర్వేయర్ గంగాధర్ లు పాల్గొన్నారు.

# సర్వ సమానత్వానికి కృషిచేసిన కారణజన్ముడు బీఆర్ అంబేద్కర్

**-ఆదోనిలో ఘనంగా జరిగిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** సర్వ సమానత్వా నికి కృషి చేసిన కారణజన్ముడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటూ.. ఆదోనిలోని ప్రజా ప్రతినిధులు, పలువురు రాజకీయ పార్టీల నాయకులు, జై భీమ్, మాల మహానాడు నాయకులు, ప్రజా సంఘాల నేతలు సందేశాలనిచ్చారు. సోమ వారం అంబేద్కర్ జయంతిని పురస్కరించు కొని బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఆదోనిలో ఘనంగా నిర్వహించారు.

**సబ్ కలెక్టర్ కార్యాలయంలో:** సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకల నుఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సబిహా పర్వీన్, ఆదోని తహసీల్దారు శివరాముడు తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో :** ఆదోని నియోజక వర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

నివాళులర్పించారు. దేశప్రజల్లో సమానత్వం కోసం అహర్నిశలు పరితపించిన కృషీవలుడు అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సామాజిక, రాజకీయ హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన ధీశాలి అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆ మహనీయుని స్ఫూర్తితో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మీనాక్షినాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, కురువ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప, రామస్వామి, ఆరేకల్లు రామకృష్ణ, జయరాం, వీరేష్, అధిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి వెళ్ళి స్థానిక శ్రీనివాస్ భవన్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి



ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ఘనంగా నివాళులర్పించారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యాంగం వికసించడంలో అంబేద్కర్ చేసిన కృషి అమోఘమని గుడిసె కృష్ణమ్మ ఈ సందర్భంగా కొనియాడారు.

**వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో:**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు ర్యాలీతో వెళ్ళి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించే ఒక శక్తివంతమైన పత్రమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీరుడు అంబేద్కర్ ఒక్కరేనని తెలిపారు.

# శ్రీమద్రామాయణం ధార్మిక జీవన మార్గదర్శిని

– శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ

– శ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్



మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** యుగయుగాలుగా తరతరాలుగా మానవులందరికి ఆదర్శవంతమైన జీవన మార్గాన్ని ప్రభోదించే అద్భుత కావ్యం శ్రీమద్రామాయణమని శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్‌స్వామీజీ అన్నారు. కర్నూలు శివారులోని గోదాగోకులం నందు నిర్వహించబడుతున్న శ్రీమద్రామాయణ మహాయజ్ఞంలో భాగంగా శ్రీ మద్రామాయణంలోని విభిన్న అంశములపై ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామీజీ, మంత్రి టీజీ భరత్‌లు రామాయణ ప్రవచన మహాయజ్ఞాన్ని ప్రారంభించారు. రామాయణ వైశిష్యాన్ని, రామాయణం ద్వారా మనం అభివృద్ది పరచుకోవలసిన మానవీయ విలువలను తన అనుగ్రహ భాషణం ద్వారా స్వామీజీ ప్రభోదించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ దేశ కాల ప్రాంతాలకు అతీతంగా సర్వ మానవాళికి ఆదర్శవంతమైన ధర్మ మార్గ ప్రవర్తకునిగా శోభిల్లిన శ్రీరామచంద్రుని జీవితం వర్తమాన సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోదాగోకులం నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీమద్రామాయణము శ్రీరామ మాతృమూర్తులు అనే అంశంపై డాక్టర్ మధుసూధనాచార్యులు ప్రసంగించారు. సాయంత్రం మాదినేని మధుసూదన్ శ్రీమద్రామాయణం-గురు ధర్మం అనే అంశంపై, హరిబెల్ సీతామహాలక్ష్మి శ్రీమద్రామాయణం-కార్యసాధకుడి లక్షణం అనే అంశంపై, డాక్టర్ కర్ణాటి చంద్రమౌళిని శ్రీమద్రామాయణం-మానవీయ విలువలు అనే అంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ప్రయాగ్‌రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామీజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, గోదాగోకులం సభ్యులు, వికాస తరంగిణి కేంద్ర సమితి అధ్యక్షులు టి రమేష్ గుప్త, పాతాలం సుబ్బారావు, కెవి సుబ్బారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, గోదాపరివారం పెరుమాళ్ల బాల సుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాష్, లింగం రవి, సురేష్ , తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రమణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, అనురాధ,లలిత, సునిత, సరితతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినికి పుస్తకాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా పొంది ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కలెక్టర్‌తో పాటు దళిత సంఘాల నాయకులు జ్యోతి వెలిగించిన అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తి పొంది జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్ధశించుకుని సాధించాలన్నారు. అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా ఉంటూ రెండేళ్ళ 11నెలల 17రోజుల్లో రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అంతటి పటిష్టమైన రాజ్యాంగాన్ని తయారు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. జిల్లా కలెక్టర్‌గా తాను ఎంపికైన తరువాత ఐఎఎస్ శిక్షణ నిమిత్తం ముస్సోరి వెళ్లిన సమయంలో అక్కడ లిఖిత పూర్వ రాజ్యాంగ ప్రతిని చూసి చాలా సంతోషం వేసిందన్నారు. ఆయన సంఘ సంస్కర్త, రచయితతో పాటు గొప్ప పండితుడన్నారు. ప్రపంచ మేధావి అని మెచ్చి వారికి భారతరత్న ఇచ్చి వారిని గౌరవించడం జరిగిందన్నారు. అంటరానితనం, కులవివక్షతను చదువుతో అధిగమించారని అందుకు విద్యార్థులు కూడా విద్య వారి జీవితంలో ఎంతప్రముఖ పాత్ర పోషిస్తుందనేది తెలుసుకోవాలన్నారు. జిల్లాలో 86 ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలు ఉన్నాయని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద నమ్మకంతో వసతి గృహంలో చేర్చడం జరిగిందని అందుకు వసతి గృహ సిబ్బంది కూడా వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బాల స్వామి, బాలనాయక్, జీవన్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ నేపథ్యంలో రూపొందించిన జానపద, ఫోక్‌డ్యాన్స్ విద్యార్థినిలు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఇటీవల వెలువడిన ఇంటర్, వొకేషనల్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ పుస్తకాలను ప్రధానం చేశారు.

# ప్రజలకు సమానత్వం కల్పించిన మహనీయుడు డా.అంబేద్కర్



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రజలందరికి సమానత్వంను కల్పించిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ అని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ సంఘ సంస్కర్తగా దేశానికి ఎన్నో సేవలు అందించారని అన్నారు. రాజ్యాంగం అందించిన గొప్ప మేధావి అన్నారు. ఇలాంటి మహనీయుడిని స్మరించుకోవడం అందరి బాధ్యతని అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరు కలిసి ఉంటూ అంబేద్కర్ సూచించిన మార్గంలో నడిచి సమాజాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఇస్మాయిల్ సేవలు చిరస్మరణీయం

-మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు, మేజర్ న్యూస్ :** పేదల డాక్టర్ గా డాక్టర్ ఇస్మాయిల్ ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. డాక్టర్ ఇస్మాయిల్ ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద ఈరోజు టీజీ వెంకటేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుండి సేవ భావంతో డాక్టర్ ఇస్మాయిల్ వైద్య సేవలు అందించేవారున్నారు. పాతబస్తీలో ఎంతోమంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ముందున్నరని టీజీ తెలిపారు. చివరికి ఆ కరోనా మహమ్మారి బారిన పడి డాక్టర్ ఇస్మాయిల్ ప్రాణాలు కోల్పోవడం శోచనీయమన్నారు. తనకు ఊహ వచ్చినప్పటి నుంచి తన తల్లిదండ్రుల కోసం మాత్రమే సమాధుల దగ్గరికి వెళ్లే వాడినని, డాక్టర్ ఇస్మాయిల్ గారితో ఉన్నటువంటి అనుబంధం ఆయన ప్రజలకు అందించిన సేవలే తనను నివాళులర్పించేందుకు రప్పించాయని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నౌషాద్ భాషా, కే యం మున్వర్ భాష, ఎస్ అన్వర్, జహంగీర్, టీజీ వలి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి చేయాలన్నదే డాక్టర్ ఇస్మాయిల్ లక్ష్యం

- గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెడతాం - రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**కర్నూలు, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు మంచి చేయాలన్నది దివంగత డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా కొత్తపేటలోని ఆయన సమాధి వద్ద మంత్రి టి.జి భరత్ నివాళులర్పించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ రూ.2కే వైద్యం చేస్తూ పేదల డాక్టర్‌గా ఆయన పేరు పొందారన్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్ ఇస్మాయిల్‌కు మంచి పేరు ఉందన్నారు. అందుకే ఆయన పేరు చిరస్థాయిలో నిలిచిపోయేలా నగరంలోని గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెట్టేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు సేవ చేయాలన్న ఆయన ఆలోచనా విధానం అందరికీ స్ఫూర్తి అవ్వాలన్నారు. తన తండ్రి టి.జి వెంకటేష్ కు, డాక్టర్ ఇస్మాయిల్‌తో ఎంతో మంచి అనుబంధం ఉందన్నారు. ఎవ్వరిని అడిగినా వీరిద్దరినీ రామ్, రహీమ్ అని పిలిచేవారని మంత్రి టి.జి భరత్ చెప్పారు. మంత్రి టి.జి భరత్ వెంట ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసిన డివిజనల్ రైల్వే మేనేజర్



నంద్యాల రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న రైల్వే మేనేజర్ సుదేష్ణ, సాతులూరు, అధికారులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** నంద్యాల రైల్వేస్టేషన్‌ను గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేష్ణసేన్ సోమవారం నంద్యాల సెక్షన్‌లో స్టేషన్లను మొదటి సారిగా తనిఖీ చేశారు. అమృత భారత స్టేషన్ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయమని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. డిఆర్‌ఎం నరసరావుపేట, దొనకొండ, మార్కాపురం, నంద్యాల స్టేషన్లను తనిఖీ చేశారు. అనంతరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నివాళులర్పించారు.

# పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ..ఓవరం

– పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు సిఎం రిలీఫ్ ఓ వరంలాంటిదని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. సోమవారం మాధవినగర్‌లోని ఆమె స్వగృహం నందు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రూ.17,77,138 లను లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదప్రజలకు అండగా నిలుస్తున్నార న్నారు. సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ.17,77,138లు వచ్చాయని వీటిని లబ్దిదారులకు అందచేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే గౌరు చరితలకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని కెఎంసి డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక అన్నారు. సోమవారం పెద్దపాడు గ్రామంలో వేదన్ని పాఠశాల మొదటి వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. చదువుతో పాటు టెక్నాలజీని అందిపుచ్చుకుని ప్రయోగాత్మకమైన అంశాలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం వేదాన్ని పాఠశాల కరస్పాండెంట్ పరమేష్ మాట్లాడుతూ తను పుట్టిన గ్రామంలో మంచి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి విద్యాబోధన చెప్పాలన్న ఉద్దేశ్యంతో పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు.